# WORLD OCEAN DAY

**Report on the programme 'Cleaning Water Bodies ' organised by MITS-NCC(08-06-2023)**

MITS-NCC organised a programme 'Cleaning Water Bodies ' in the premises of MITS college on 8th june , 2023.On this day all the cadets in the presence of our ANO Lt.Dr.N.Naveen Kumar everyone participated actively in cleaning our college water bodies .The programme was started by our ANO Sir by giving a speech on the importance of cleanliness of water and water pollution.Then all the cadets carried out the work manually and with the help of each other we managed to clean those water bodies . There were plastic covers,unwanted plants and all other wastes which was a bit difficult to clean up but all the cadets shown their interest and dedication towards cleaning their surroundings.After cleaning up the water bodies , two of the cadets well explained the usage of water and how we are wasting the water in our daily life and the problems to be faced in future due to lack of water . By participating in this programme the cadets came to know the benefits and necessity of cleanliness of water . After all these all the cadets along with our ANO had a photoshoot and that was the end of the programme .

సూర్య
www.suryaa.com
09 Jun 2023 - Page 7

## మిట్స్‌లో ప్రపంచ మహాసముద్ర దినోత్సవం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో నందు ఎన్.సి.సి విభాగం వారు గురువారం ప్రపంచ మహాసముద్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కళాశాల విద్యార్థులు క్యాడెట్స్ సముద్రం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంగళ్లులోని మల్లేశ్వరం చెరువులో ఉన్న చెత్తను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం జరుపుకుంటున్నాయని,ఒకప్పుడు సముద్రాలు వేరు,ఇప్పుడు వేరన్నారు.ఎందుకంటే ఇప్పుడు వాటిలో నిండా కాలుష్యమేనని,రోజు మనం వాడే వస్తువుల్లో ఎక్కువగా ఉండేవి ప్లాస్టికేనని, మనం పారేసే చెత్తలో కూడా ప్లాస్టిక్ కవర్లే చాలా ఉంటా యన్నారు.ఇలాంటి చెత్తలను చాలా భాగం సముద్రాల్లో కలుస్తోందని, అక్కడ పారేస్తే, అడిగే వాళ్లు ఉండరు కదా అని చాలా దేశాలు తమ చెత్తను నౌకల్లో తరలించి సముద్రాల్లో పడేస్తున్నాయని,ఇలా రోజూ వేల టన్నుల చెత్త సముద్రాల్లో కలుస్తోందని,అందులో ఎక్కువ భాగం ఉన్నది ప్లాస్టిక్కేనన్నారు.అది ఎంతకీ భూమిలో కరగదు. సముద్రాల్లో చేపలు ఇతర జీవుల్ని అది చంపేస్తోంది.ఆ కాలుష్యపు నీటి నుంచి ఎటు వెళ్లాలో తెలియక ఆ మూగ జీవులు చనిపోతు న్నాయని, ఇలా మహా సముద్రాలు సైతం ప్లాస్టిక్ కాలుష్యంతో సర్వనాశనం అవుతున్నా యన్నారు. నేడు ప్రపంచ మహాసముద్రాల దినో త్సవం కాబట్టి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు మనమంతా ఎవరికి వాళ్లం బలంగా నిర్ణయించుకుంటే చాలా వరకూ కాలుష్యాన్ని తగ్గించిన వాళ్లం అవుతామని, ఇది ప్రతి విద్యార్థి మరియు ఎన్.సి.సి క్యాడెట్స్ ప్రజలకుఅవగహానకల్పించాలన్నారు.ఈ కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యువరాజ్, ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# WORLD OCEAN DAY

ఈనాడు
epaper.eenadu.net

## మల్లేశ్వరం చెరువులో స్వచ్ఛ సేవ



స్వచ్ఛసేవలో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

**అంగళ్లు (కురబలకోట):** చెరువులను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువ రాజ్ అన్నారు. మహాసముద్ర దినోత్సవం సందర్భంగా కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లకు సముద్రం, చెరువుల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మల్లేశ్వరం చెరువుకు వెళ్లి అక్కడ ఉన్న చెత్తను శుభ్రం చేశారు. సముద్రాల్లో ప్లాస్టిక్ కవర్లు పారేయడం వల్ల కాలుష్యం ఏర్పడుతోందని తెలిపారు. చెరువులు శుభ్రంగా ఉండాలంటే ప్లాస్టిక్, చెత్త కలవకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ పేపర్ల వల్ల చెరువుల్లోని మూగజీవులు చనిపోతున్నాయని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఆలోచించి చెత్తను చెరువులు, కాలువల్లో పడేయకుండా చూడాలని సూచించారు. ఎన్‌సీసీ లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Date : 09/06/2023 EditionName :
ANDHRA PRADESH( ANNAMAYYA )
PageNo :

# WORLD OCEAN DAY




**‘ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి’**

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ యువరాజ్   సూచించారు. గురువారం కురబలకోట మండలంలో ప్రపంచ మహాసముద్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మిట్స్ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాండిడేట్స్‌తో పాటు విద్యార్థులు మండలంలోని అంగళ్లు మల్లేశ్వరం చెరువులోని వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఎన్సిసి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.